| **Headline:** NSE Investor Fair receives overwhelming response in Visakhapatnam | |
|---|---|
| **Source:** Various newspapers | **Date:** 3 January 2019 |

## Times of India

# NSE aims to double its customer base to 10 cr

Venkatesh.Bayya
@timesgroup.com

**Visakhapatnam:** The National Stock Exchange (NSE), India's largest bourse, is aiming to double its customer base from the existing 5 crore to 10 crore in the next five years, NSE's chief business development officer Ravi Varanasi said on Thursday.

Buoyed by the increasing online penetration and the bourse's outreach and educational initiatives, NSE is also targeting doubling the number of transactions, said Varanasi, who was in the city for NSE's awareness fair.

"NSE currently has a capacity to handle 2 lakh transactions per second. On a daily basis we facilitate Rs 30,000 crore worth of cash transactions and nearly Rs 1.5 lakh crore worth of transactions in the commodities market," he said.

According to him, government bonds and securities as well as agro-commodities such as cotton, spices and pulses are focus areas for NSE. While the latter will help stabilise the market price for farmers, the former will play a great role in increasing retail participation and investment in government bonds, he explained.

## Hindu

# Entrepreneurs, merchant bankers sensitised at NSE Investment Fair

### Career in financial markets and SME funding discussed

**SPECIAL CORRESPONDENT**
VISAKHAPATNAM

Spreading awareness on judicious investment is a necessity to get timely appreciation of one's hard-earned money, HRD Minister Ganta Srinivasa Rao has said.

Inaugurating an 'Investor Fair' organised by the National Stock Exchange (NSE) on Thursday, he said the programme was aimed at inculcating the equity cult among entrepreneurs, investors and students ."Small and medium enterprises and financial advisers should be educated well on the significance of financial resources. I believe that all



NSE Chief Business Development Officer Ravi Varanasi.

the participants of the 'Investor Fair' will support the development of Visakhapatnam, with the help of guidance gained on financial planning,'' he said.

NSE Chief Business Development Officer Ravi Varanasi said entrepreneurs in SME clusters would be benefited immensely, by listing themselves on the NSE's platform.

**Digital education**

"Visakhapatnam has been ranked 13th in the Centre's Smart City rating and is on the verge of becoming a hub for digital education. The NSE has organised numerous investment awareness programmes in more than 20 colleges in the city," Mr. Varanasi said. The fair focused on three themes–career in financial markets, SME funding and Indian growth story. Brokers, asset management companies, merchant bankers and CA firms took part.

## New Indian Express

# NSE INVESTOR FAIR 2019, A BIG DRAW IN VIZAG CITY

**EXPRESS NEWS SERVICE**
@ Visakhapatnam

"THE NSE Investor Fair 2019 has spread awareness among students, owners of small and medium enterprises and financial advisers on the significance of financial resources for a better future. The NSE took the initiative to conduct the fair," said Ganta Srinivasa Rao, the HRD minister. He inaugurated the fair at the VMRDA Children's Arena here on Thursday.

To create awareness about the stock exchange business and inculcate ideas about equity among entrepreneurs, investors and students of the Port City, the National Stock Exchange of India Ltd (NSE) organised the fair. Along with the minister, GITAM in-charge vice-chancellor Prof K Sivarama Krishana, NSE chief business development officer (CBDO) Ravi Varanasi, NSE CEO Abhilash Mishra and a large number of people participated in the fair.

On the occasion, Ravi Varanasi said, "The NSE has gained tremendous importance in recent years. We are confident that entrepreneurs in SME clusters in Vizag and surrounding areas will be able to benefit immensely by listing on the NSE platform. We are here to explain the benefits of listing of enterprises. Visakhapatnam is in the 13th position in the Centre's smart city rankings and is on the verge of becoming a hub of digital education. Very soon, it will grow further as the State's business/financial capital."

The fair focused on three themes - career in financial markets, SME funding and Indian growth story and financial markets.




**THE FAIR'S THEME AND PARTICIPANTS**

**The fair focused on 3 themes**

- Career in financial markets
- SME funding
- Indian growth story and financial markets
- The sessions received an overwhelming response, with active participation from member-brokers, asset management companies, merchant bankers, chartered accountancy firms

It received an overwhelming response, with active participation from member-brokers, asset management companies, merchant bankers, chartered accountancy firms.

The NSE had also organised numerous investment-awareness programmes recently in more than 20 colleges of the city. The winners were felicitated at the event and the minister, collector Pravin Kumar felicitated the winners of quiz competition with medals and certificates.

Later, the session on 'Career Opportunities in Financial Markets', highlighted the importance of finance and gave the students an understanding of how to make a career in financial markets for a sustainable future. Prof. K Sivarama Krishna said that financial literacy was a life skill, which was as important as mathematics or languages. Over 1,000 students participated in the quiz competition, conducted in the city colleges, as a pre-event activity to create awareness on the financial markets.

On the 'SME Funding: Role of Capital Markets' session, many entrepreneurs attended in large number and was supported by the VCCI and the FTAPCCI. Abhilash Mishra and Ravi Varanasi pointed out that the NSE-listing of the SMEs facilitated capacity building for the SMEs. The NSE conducted nearly 2,500 investor awareness sessions in all districts in India, apart from SME conferences in various SME clusters. The concluding session focused on Indian growth story and financial markets and was attended by a large number of investors.

## Eenadu

### స్టాక్ ఎక్స్ఛేంజ్ కోర్సులకు కృషి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : స్టాక్ ఎక్స్ఛేంజ్ కోర్సులను ప్రారంభించేందుకు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో కరిక్యులం ఉండేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. నగరంలోని వీఎంఆర్‌డీఏ బాలల ప్రాంగణంలో గురువారం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఇన్వెస్టర్స్-2019 ఫెయిర్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఈ ద్వారా అమరావతి బాండ్లను ప్రభుత్వం విడుదల చేసినప్పుడు గంట వ్యవధిలో రెండు వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. స్టాక్ ఎక్స్ఛేంజీకి సంబంధించి విద్యార్థులకు అవగాహన అవసరమన్నారు. ఎన్ఎస్ఈ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి గంటా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి రవి వారణాసి, గీతం వీసీ ఆచార్య కె. శివరామకృష్ణ, విజయనగరం జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతిరాణి, ఎన్ఎస్ఈ అధికారులు అభిలాష్ మిశ్రా, ఆచార్య ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## Sakshi

### ఎన్ఎస్ఈపై విశ్వాసం పెరుగుతోంది

**ఎన్ఎస్ఈ ఇన్వెస్టర్ ఫెయిర్‌లో అధికారులు**



ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న నిఫ్టీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి రవి వారణాసి

**విశాఖసిటీ:** ఇటీవల కాలంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)పై పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతోందని ఎన్ఎస్ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి రవి వారణాసి అన్నారు. విశాఖలోని వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో ఎన్ఎస్ఈ నేతృత్వంలో జరిగిన ఇన్వెస్టర్ ఫెయిర్‌ను గురువారం మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విశాఖ చుట్టుపక్కల ప్రాంతాల్లోని చిన్న మధ్యతరహా పరిశ్రమల క్లస్టర్లలో వ్యాపారవేత్తలు నిఫ్టీ ప్లాట్‌ఫామ్‌పై లిస్టింగ్ చేయడం ద్వారా మంచి ప్రయోజనం పొందే అవకాశాలున్నాయని చెప్పారు. ప్రస్తుతం 190కి పైగా పరిశ్రమలు లిస్టింగ్ అయ్యాయని తెలిపారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల్ని మెరుగుపరిచేందుకు ఎన్ఎస్ఈ ఆధ్వర్యంలో ఈ తరహా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్టాక్ మార్కెట్లలో ఉపాధి, ఎస్ఎంఈ ఫండింగ్, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి, ఫైనాన్షియల్ మార్కెట్‌ల గురించి అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ విద్యార్థులు, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల యజమానులు, ఆర్థిక సలహాదారులకు అత్యుత్తమ భవిష్యత్తుకు జాతీయ స్థాయి సంస్థలు ఈ తరహా సదస్సులు నిర్వహించడం శుభపరిణామనన్నారు. సదస్సు అనంతరం విద్యార్థులకు స్టాక్ మార్కెట్‌లపై అవగాహన కల్పించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఈ సీఈవో అభిలాష్ మిశ్రాతో పాటు వివిధ బ్యాంకుల అధికారులు, స్టాక్ బ్రోకర్లు, చార్టెడ్ అకౌంటెన్సీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## Andhra Jyothy

# ఆర్థిక ప్రణాళిక, పెట్టుబడులపై అవగాహన అవసరం

**▸▸ మంత్రి గంటా శ్రీనివాసరావు**

**మహారాణి పేట, జనవరి 3:** ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రణాళిక, పెట్టుబడులపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. చిల్డ్రన్ ఎరీనాలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పెట్టుబడి దారులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులకు ఈక్విటీల పట్ల అవగాహన కల్పించే ఇన్వెస్టర్ ఫెయిర్‌లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఆర్థికాభివృద్ధి సాధించాలంటే వ్యాపార పెట్టుబడులపై అవగాహన కలిగి ఉండాలని మంత్రి గంటా అన్నారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ప్రత్యేక బోధనా తరగతులు నిర్వహించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో




మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

ఎన్ఎస్ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వి.రవి తదితరులతో పాటు పలువురు వ్యాపారవేత్తలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## Andhra Bhoomi




విశాఖ వుడా చిల్డ్రన్ థియేటర్‌లో గురువారం నిర్వహించిన ఇన్వెస్టర్ ఫెయిర్‌లో మాట్లాడుతున్న మంత్రి గంటా

# ఇన్వెస్టర్ ఫెయిర్‌తో వ్యాపార సంస్థలకు చేయూత

**❖ వనరులపై అవగాహనతోనే ఉత్తమ భవిత ❖ మంత్రి గంటా శ్రీనివాసరావు**

**ఆంధ్రభూమి బ్యూరో**

విశాఖపట్నం, జనవరి 3: ఇన్వెస్టర్ ఫెయిర్ ద్వారా వ్యాపార సంస్థలకు మేలు జరుగుతుందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ వుడా చిల్డ్రన్ థియేటర్‌లో గురువారం నిర్వహించిన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ) ఇన్వెస్టర్ ఫెయిర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇన్వెస్టర్ ఫెయిర్-2019 ద్వారా విద్యార్థులు, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల యజమానులు, ఆర్థిక సలహాదారులకు అత్యుత్తమ భవిష్యత్‌కు ఉపయుక్తమైన ఆర్థిక వనరులపట్ల అవగాహన కల్పించనున్నారన్నారు. ఈ ఇన్వెస్టర్ ఫెయిర్‌కు హాజరైన వారు ఆర్థిక ప్రణాళిక అనే అంశంపై తమకు లభించిన మార్గ నిర్దేశకత్వం ద్వారా విశాఖ అభివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తున్నామన్నారు. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖలో పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులకు ఈక్విటీల పట్ల అవగాహన కల్పించే ప్రయత్నంలో ఇన్వెస్టర్ ఫెయిర్‌ను నిర్వహించడం మంచి ఫలితాలనిస్తుందన్నారు. ఆయా పోటీల్లో విజేతులకు మంత్రి గంటా చేతులమీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఆర్థిక మార్కెట్‌లో ఉపాధి, ఎస్ఎంఈ ఫండింగ్, భారతీయ వృద్ధి, ఫైనాన్షియల్ మార్కెట్లు అనే అంశాలపై చర్చించారు.

## Praja Sakti

# ఎన్ఎస్ఇ ఫెయిర్‌తో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎన్ఎస్ఇ ఇన్వెస్టర్ ఫెయిర్ 2019 ద్వారా విద్యార్థులు, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల యజమానులు, ఆర్థిక సలహాదారులకు అత్యుత్తమ భవిష్యత్తు ఉంటుందని మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వుడా బాలల ప్రాంగణంలో గురువారం స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఇ) ఆధ్వర్యంలో పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులకు ఈక్విటీల పట్ల అవగాహన కల్పించారు. ఈ ఫెయిర్‌కు మంత్రి గంటా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్వెస్టర్ ఫెయిర్‌లో పాల్గొన్న అభ్యర్థులందరూ ఆర్థిక ప్రణాళిక అనే అంశంపై విశాఖపట్నం అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి రవి వారణాసి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎన్ఎస్ఇకి అపూర్వమైన




జ్ఞాపిక అందుకుంటున్న మంత్రి గంటా

స్పందన లభిస్తోందన్నారు. రాష్ట్రంలోని వ్యాపార వేత్తలకు లిస్టింగ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను తాము విశిదీకరిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వాతీరాణి తదితరులు పాల్గొన్నారు.